## కంప్లయింట్ చేసిన వ్యక్తి చనిపోతే.. కేసు విచారణ ఎలా?

### మేడిగడ్డపై కెటిఆర్ పిటిషన్‌లో హైకోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** జయశంకర్ భూపాలపల్లిలోని మేడిగడ్డ బీటలు వారడానికి అవినీతే కారణమని పేర్కొంటూ ఫిర్యాదు చేసిన రామలింగ మూర్తి చనిపోయినందున ఆయన కింది కోర్టులో చేసిన ఫిర్యాదు విచార ణార్హం కాదని హైకోర్టు చెప్పింది. ఫిర్యాదుదారు లేనపుడు ఫిర్యాదుపై కింది కోర్టు విచారణ చేయలేదని అభిప్రాయపడింది. దీనిపై పిపి పల్లె నాగేశ్వ ర్‌రావు స్పందిస్తూ, ఫిర్యాదుదారు లేకపోయినా విచారణ చేపట్టవచ్చని, సుప్రీం కోర్టు ఆర్డర్ కూడా ఉందని చెప్పారు. దీంతో విచారణను 24కు వాయిదా వేసింది. మేడిగడ్డ కుంగుబాటుకు అవినీతి కారణమని, ఇందుకు నాటి సీఎం కె.చంద్రశేఖర్‌రావు, నాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు, అప్పటి అధికారే కారణమనే ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు కొట్టివేసింది. దీనిపై రివిజన్ పిటిషన్‌ను విచారించేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్జి నిర్ణయం తీసుకుంది. కేసీఆర్, హరీష్ ఇతరులకు నోటీసులు ఇచ్చింది. వీటిని కేసీఆర్, హరీష్ హైకోర్టులో సవాలు చేసిన పిటిషన్లను శుక్రవారం జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు. పీపీ వాదిస్తూ రూ.1.30 లక్షల కోట్లు దుర్వినియోగానికి చెందిన ఫిర్యాదును ప్రజల ఆస్తి కోణంలో చూడాలని కోరారు. సీఆర్పీసీ సెక్షన్ 256 ప్రకారం ఫిర్యాదుదారు లేకపో యినా విచారణ చేయవచ్చునని చెప్పారు. గడువు కావాలని కోరగా, తదు పరి విచారణ 24కి వాయిదా పడింది.

## ఎవరినీ వేధించలేదు

### ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్‌పై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్ర ధర్‌గౌడ్ పంజాగుట్ట పీఎస్లో చేసిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసులో నిందితులను తాము వేధించలేదని పోలీసుల తరఫున పీపీ పి.నాగేశ్వ ర్‌రావు చెప్పారు. పోలీసులు చిత్రహింసలు పెట్టారంటూ హరీష్‌రావు లాయర్ చేసిన వాదనను తప్పుపట్టారు. ఆ కేసు దర్యాప్తును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు పోలీసులు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌తోపాటు, కేసు కొట్టేయాలని హరీష్, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్లపై 27న విచారిస్తామని జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం ప్రకటించారు. అప్పటి వరకు కేసు విచారణపై ఉన్న స్టే కొనసా గుతుందన్నారు.

## కెటిఆర్ పిటిషన్‌లో పోలీసులకు నోటీసులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి బిల్డర్లు, కాంట్రాక్టర్ల నుంచి వసూలు చేసిన రూ.2500 కోట్లను ఢిల్లీకి పంపారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన విమర్శలపై కాంగ్రెస్‌కు చెందిన బి.శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు మార్చి 29న బంజారాహిల్స్ పోలీసుస్టేషన్లో కేసును క్వాష్ చేయాలనే పిటిషన్‌పై హైకోర్టు విచారణ వచ్చే నెల 18కి వాయిదా పడింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలన్న కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు. ప్రతివాదులైన పోలీసులకు, ఫిర్యాదుదారు శ్రీని వాసరావుకు నోటీసులిచ్చారు.
ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనకు సంబంధించి ముషీరాబాద్ పోలీసు స్టేషన్లో నమోదైన కేసును క్వాష్ చేయాలంటూ బీఆర్ఎస్ నేతలు సిరిసిల్ల, ముషీరా బాద్ ఎమ్మెల్యేలు కె.తారకరామారావు, ఎం.గోపాల్ వేసిన పిటిషన్లపై హైకో ర్టు విచారణ మార్చి 12కి వాయిదా పడింది. పోలీసులతోపాటు ఫిర్యాదు దారు ఆర్.ప్రేమ్‌కుమార్లకు జస్టిస్ లక్ష్మణ్ నోటీసులు జారీ చేశారు. కౌంటర్లు దాఖలని ఆదేశించారు.

## తాజ్ బంజారా హోటల్ సీజ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బంజారాహిల్స్ తాజ్ బంజారా హోటల్‌ను జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా ఆస్తి పన్ను చెల్లించ కపోవడంతో ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆస్తి పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు జారీ చేసిన హోటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హోటల్‌ను శుక్రవారం సీజ్ చేశారు. మొత్తం రూ.కోటి 47 లక్షల ఆస్తిపన్ను బకాయిపడింది. అయితే మధ్యా హ్నం స్పందించిన హోటల్ యజమాన్యం బకాయి డబ్బులలో సగం చెల్లిం చింది. తిరిగి హోటల్‌ను తెరిచారు.

## ప్రతిపక్ష పార్టీతో కుమ్మక్కయ్యారు..

### ప్రభుత్వ సమాచారాన్ని లీక్ చేస్తున్నారు

### టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కొంతమంది అధికారులు ప్రతిపక్షంతో కుమ్మ క్కై ప్రభుత్వ సమాచారాన్ని లీక్ చేస్తున్నారని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు. ప్రభుత్వంలోని పలు శాఖల్లో విధులు నిర్వహిస్తున్న కీలక అధికారులపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై మధుయాష్కీ గౌడ్ మీడి యాతో చిట్‌చాట్ నిర్వహించారు. సోమేశ్ కుమార్ బాగోతం ఇంకా బయ టపడాలన్నారు. సోమేశ్ కుమార్ అండతోనే జిఎస్‌టి కుంభకోణం జరిగిం దని అభిప్రాయం వ్యక్తం చేశారు. దోచిపెట్టిన, దాచిపెట్టిన అధికారులపై విచారణ జరగాలన్నారు. అభయ్ కుమార్ లాంటి వారిపై చర్యలు అవసర మన్నారు. విచారణలో వేగం లేనందునే రాజీ కుదిరిందనే ఆరోపణలు వస్తు న్నాయన్నారు. విచారణ చేయాల్సిన అధికారులే దోషులు కావడంతో విచా రణ ముందుకు సాగడం లేదని తెలిపారు. సింగరేణిలో ఎంఎల్‌సి కవితకు అన్ని రకాలుగా సహకరించిన అధికారి, తమ ప్రభుత్వంలో ఉన్నత స్థానం లో ఉన్నారని మధుయాష్కీ గౌడ్ చెప్పారు. ప్రతిపక్ష పార్టీతో కుమ్మక్కై ప్రభు త్వ సమాచారాన్ని లీక్ చేస్తున్నారని మధుయాష్కీ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక సంధికాలం ముగిసిందని, చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని పక్కనపెట్టాలన్నారు.

## నీటి నిల్వలు పెరిగాయి

### కేంద్ర జల వనరుల కమిషన్

**న్యూఢిల్లీ :** దేశంలోని నీటి రిజర్వాయర్లలో నీటి నిల్వలు పెరిగాయని కేంద్ర జలవనరుల కమిషన్(సిడబ్ల్యుసి) వెల్లడించింది. కమిషన్ అజమా యిషీలోని 155 రిజర్వాయర్లలో నీటి నిల్వలు 98.974 బిలియన్ క్యూబిక్ మీటర్లకు చేరుకుందని ఒక అధికారిక నివేదికలో తెలిపింది. ఇది మొత్తం నిల్వ సామర్థ్యంలో 55 శాతానికి సమానమని, గత యేడాది ఇదే సమయా నికంటే 120 శాతం అధికమని, గత పది సంవత్సరాల సగటు నిల్వల కంటే 116 శాతం అధికమని సిడబ్ల్యుసి తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్‌లతో కూడిన ఉత్తర రీజియన్‌లో మొత్తం నిల్వ సామ ర్థ్యంలో 30 శాతానికి చేరుకుంది. ఇది సాధారణ నిల్వ సామర్థ్యం 40 శాత కంటె తక్కువ. అస్సాం, జార్ఖండ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్, త్రిపుర, నాగా లాం డ్, బిహార్‌లో కూడిన తూర్పు రీజియన్ నీటి నిల్వ సామర్థ్యం 54 శాతానికి చేరుకుంది. ఇది గత యేడాదికంటే(55శాతం) స్వల్పంగా తక్కువ. గుజరాత్, మహారాష్ట్ర, గోవాతో కూడిన పశ్చిమ రీజియన్ నీటి నిల్వలు 67 శాతానికి చేరుకున్నాయి. ఇది సాధారణ నీటి నిల్వ(51 శాతం), గత ఏడాది నిల్వ(56 శాతం) కంటే గణనీయమైన పెరుగుదల. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లతో కూడిన కేంద్రం ప్రాంత రిజర్వాయర్లలో నీటి నిల్వ 57 శాతానికి చేరుకుంది. ఇది సాధా రణ నిల్వ సామర్థ్యం(50శాతం), గత యేడాది నిల్వ సామర్థ్యం(53 శాతం)కంటే అధికం. ఇక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమి ళనాడుతో కూడిన దక్షిణ ప్రాంతంలో నీటి నిల్వలు 53 శాతానికి చేరుకు న్నాయి. సాధారణ నీటి నిల్వ(41శాతం), గత యేడాది నిల్వ(30 శాతం) కంటె ఎక్కువ. వర్షపాతం లోటుతో ముఖ్యంగా పంజాబ్, ఒడిషా సబ్ డివి జన్లలో నీటి నిల్వలు తగ్గాయని నివేదికలో పేర్కొన్నారు. ప్రధాన నదీ పరి వాహక ప్రాంతాలైన గంగ, నర్మద, గోదావరి, కృష్ణా, కావేరి బేసిన్లలో నీటి నిల్వలు పెరుగగా, సింధు, బ్రహ్మణి, వైతరణి పరివాహక ప్రాంతాలలో నీటి నిల్వలు తగ్గాయని సిడబ్ల్యుసి వెల్లడించింది.

# ముదురుతున్న భాషా వివాదం

### కేంద్ర మంత్రి ప్రధాన్, సిఎం స్టాలిన్ పరస్పర విమర్శలు

**న్యూఢిల్లీ/చెన్నై :** కేంద్రం, తమిళనాడుల మధ్య మరో సారి భాషా వివాదం చెలరేగింది. శుక్రవారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దక్షిణాది రాష్ట్రం రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచిం చగా, ఎట్టి పరిస్థితిలోను ద్విభాషా విధానాన్ని వదులుకో మని తమిళనాడు స్పష్టం చేసింది. జాతీయ విద్యా విధా నం(ఎన్ఇపి) అమలు చేసేందుకు తమిళనాడు అంగీక రించడం లేదని, రాజకీయ ప్రయోజనాలే వారికి ముఖ్య మని ప్రధాన తమిళనాడు సిఎం ఎం.కె.స్టాలిన్‌పై విమ ర్శలు గుప్పించారు. జాతీయ విద్యా విధానంలో హిందీ భాష అమలు తప్పనిసరి కావడంతో తమిళనాడు ససే మిరా అంటున్నది. కేంద్ర నిధులలో తమిళనాడు వాటిని పొందాలంటే జాతీయ విద్యా విధానం అమలు చేయా లని కేంద్రం ఒత్తిడి చేస్తున్నదని డిఎంకె ఆరోపించింది. 1965లో హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని నిర్వహించి డిఎం కె విజయం సాధించింది. పలువురు తమిళ భాషాభిమా నులు ఉద్యమించి ఆత్మాహుతి చేసుకున్నారు. కేంద్ర ప్రతిపాదిత జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్రంలోని ప్రతి పక్ష పార్టీ ఏఐడిఎంకె కూడా వ్యతిరేకిస్తున్నది. రాజకీ యాలకు అతీతంగా ఆలోచించి జాతీయ విద్యా విధానం వల్ల యువతకు లభించే అవకాశాలను నాశనం చేయొ ద్దని ప్రధాన్ శుక్రవారం స్టాలిన్‌కు లేఖ రాశారు. స్టాలిన్ గతంలోనే ప్రధాని మోదీకి లేఖ రాస్తూ కేంద్రం ప్రాయో జిత సమగ్ర శిక్ష అభియాన్(ఎస్ఎస్ఎ), పిఎం ఎస్‌హెచ్ ఆర్ఐ స్కూల్స్ తమకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. స్టాలిన్ ప్రధానికి రాసిన లేఖ సమాఖ్య భావనకు విరుద్ధమని, విద్యా వ్యవస్థలో సంస్కరణలకు విఘాతంగా ఉందని ప్రధాన్ వ్యాఖ్యానించారు. జాతీయ విద్యా విధానం కేంద్రం, తమిళనాడు ప్రభు త్వాల మధ్య కలహాలకు కారణమైంది. పలు పథకాలకు సంబంధించి కేంద్రం నిధులను నిలిపివేసిందని తమిళ నాడు ప్రభుత్వం ఆరోపించింది. జాతీయ విద్యావిధా నంతో తమిళనాడులోని విద్యార్థులు, అధ్యాపకులు, విద్యా సంస్థలకు చేకూరే ప్రయోజనాలకు విఘాతం కలుగుతోందని, జాతీయ విద్యా విధానం చేకూర్చే ప్రయోజనాలు రాష్ట్ర యువతకు అందకుండా పోతున్నా యని కేంద్ర మంత్రి ఆక్షేపించారు. ఎన్ఇపి–2020తో ఏ భాషను బలవంతంగా రుద్దబోమని, పలు బిజెపియేతర రాష్ట్రాలు కూడా రాజకీయాలకు అతీతంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తున్నాయని ప్రధాన్ తెలి పారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని ప్రధాన్ సిఎం స్టాలి న్‌కు సూచించారు. ఇందుకు సమాధానంగా సిఎం స్టాలిన్ పన్నుల వాటాలో తమకు రావాల్సిన రూ.2150 కోట్లను విడుదల చేయాలని, తమిళనాడు ద్విభాషా విధానాన్నే అమలు చేస్తుందని, తమిళం, ఆంగ్లం భాష లనే తమ విద్యా విధానంలో పాటిస్తామని, ఇందులో రాజకీయాలకు చోటెక్కడని ప్రశ్నించారు. విద్య అనేది తమిళుల హక్కు అని, ఇందులో రాజకీయం చేస్తున్నదె వరో అర్థం చేసుకోవాలన్నారు. తమిళనాడు బిజెపి విభా గం కూడా స్టాలిన్‌పై విమర్శలు గుప్పించింది. స్టాలిన్‌ను తరిమేయండి అని ఆన్‌లైన్ ఉద్యమాన్ని ఆరంభించింది. తమిళనాడు బిజెపి చీఫ్ కె.అన్నామలై కూడా స్టాలిన్ వ్యతిరేక ఉద్యమాన్ని సమర్థించారు. తమిళనాడులో మూడో భాష అమలుపై విద్యార్థులతో సర్వే నిర్వహించా లని అన్నామలై ఎక్స్ వేదికగా స్పందించారు. ఎఐడిఎంకె ప్రధాన కార్యదర్శి కె.పళనిస్వామి నూతన విద్యా విధా నంలోని కొన్ని అంశాలు తమిళనాడుపై ప్రభావం చూపే విగా ఉన్నాయని పేర్కొన్నారు. కాగా కేంద్ర మంత్రి ప్రధాన్‌కు వ్యతిరేకంగా డిఎంకె విద్యార్థి విభాగం ఫిబ్ర వరి 25న రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది.

## సాహితీవేత్తల పేరుతో అవార్డులు ఇవ్వాలి



టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సాయిబాబా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అంతర్జాతీయ మాతృభాషా పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా సాహి తీవేత్తలైన దాశరథి రంగాచార్య, కాళోజీ, డాక్టర్ సి.నారాయణరెడ్డి మొదలైన వారిని స్మరించుకుంటూ, వారి పేర్లమీద స్మారక అవార్డులను తెలుగు భాష కోసం పాటుపడి, సేవ చేసిన సాహితీ మూర్తులకు అవార్డులను ప్రదానం చేయాలని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలుగు భాషను అధికార భాషగా ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో తెలుగు అధికార భాషగా అమలుకు నోచుకోబడలేదని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా అన్నారు. దోమల్‌గూడ నగర పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లడుతూ ఈ విష యంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో తెలుగుజాతి చరిత్ర, సాహితీ, సాంస్కృతులను పరిరక్షించాలని కోరారు. గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామా రావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగుదేశం హయాంలో ట్యాంకుబండ్‌పై తెలుగు సాహితీ వైభవా నికి ప్రతిరూపంగా కళామతల్లికి, తెలుగుజాతికి సేవలు చేసిన వారి విగ్రహాలను ప్రతిష్ఠించారన్నారు. గత ప్రభుత్వ హయంలో పట్టించుకోపోవడంతో శిథిలావ స్థకు చేరుకున్నాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇంతవరకు ఏ విధమైన చర్యలు చేపట్టలేదన్నారు. తెలు గుభాష ఉన్నత్యాన్ని కాపాడిన ఆ తెలుగు వెలుగుల కళా ప్రాంగణాలను శుభ్రపరిచి ఒక పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుటకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాల న్నారు. తెలుగు సాహితీ, సాంస్కృతులకు ఊపిరులూ దిన ఎన్‌టిఆర్ ఘాట్ కూడా పర్యవేక్షణ లేక పెచ్చు లూడి శిథిలావస్థకు చేరిందన్నారు. వెంటనే దాన్ని కూడా మరమ్మతులు చేసి, పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

### జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్‌పై..

## వివాహేతర సంబంధం ఆరోపణలతో భార్య, బంధువుల దాడి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జిహెచ్ఎంసి పరిపాలన విభాగం జాయింట్ కమిషనర్‌గా పనిచేస్తున్న జానకి రామ్ వేరే మహిళతో ఉండగా అతని భార్య ప్రత్యక్షంగా పట్టుకున్నారు. జానకిరామ్ ఎక్కడ పనిచేసిన అక్కడ కార్యాలయంలో ఉన్న అమ్మాయిలతో అక్రమ సంబం ధాలు పెట్టుకుంటాడని భార్య కళ్యాణి ఆరోపించారు. జానకిరామ్ తనకంటే 20 ఏళ్ల చిన్న వయసున్న అమ్మా యితో అక్రమ సంబంధం పెట్టుకొని అక్కడే ఉంటుం డగా భార్య కళ్యాణి పట్టుకొని ఇద్దరినీ చితకబాదింది. కుటుంబాన్ని వదిలేసి గత కొద్ది రోజులుగా జానకిరామ్ వారాసిగూడలో ఆ అమ్మాయితో ఉంటున్నాడని తెలి పింది. భర్త రోజుల తరబడి ఇంటికి రాకపోవడంతో ఎక్కడికి వెళుతున్నాడని భార్య కళ్యాణి నిఘా పెట్టారు. సికింద్రాబాద్ వారాసిగూడలో అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఇద్దరిని కళ్యాణి శుక్రవారం ప్రత్యక్షంగా పట్టుకున్నారు. గొడవ జరుగుతున్న సమయంలో ఇరుగు పొరుగువారు పోలీసులకు సమాచారం అందించడంతో వారాసిగూడ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇద్దరిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ విషయంపై వారాసిగూడ సిఐ సైదులు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 9:30 గంటలకు 100 కాల్ రావటంతో వారసిగూడలో సంఘ టన స్థాలానికి వెళ్లామని చెప్పారు. జిహెచ్ఎంసిలో సం యుక్త కమిషనర్‌గా పనిచేస్తున్న జానకిరామ్ వేరే మహి ళతో ఉండగా ఆయన భార్య కళ్యాణి ప్రత్యక్షంగా పట్టు కున్నట్లు చెప్పారు. గతంలో మెదక్ మున్సిపాలిటీ కమిష నర్‌గా జానికిరామ్ పని చేశారు. వారసిగూడ సమీపం లోని బౌద్ధనగర్‌లో నివాసం ఉంటున్నారన్నారు. జానకి రామ్‌ను, దివ్యను గాంధీ ఆస్పత్రికి తరలించామన్నారు. 4 నెలలుగా భార్యకి జానికిరామ్ దూరంగా ఉంటున్నా రని తెలిపారు. మొదటి భార్య చనిపోవడంతో ఆరు సంవత్సరాల క్రితం కళ్యాణిని జానకిరామ్ రెండవ పెళ్లి చేసుకున్నారని చెప్పారు. పెళ్లి అయిన దగ్గర నుండి తనను శారీరకంగా హింసిస్తున్నాడని కళ్యాణి ఫిర్యాదు చేశారన్నారు. కళ్యాణి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం తప్పు అని, జానకిరామ్ ఫిర్యాదు చేస్తే కళ్యాణిపై కేసు ఫైల్ చేస్తామని సిఐ సైదులు తెలిపారు.

## నూతన ప్రాంగణంలోకి 'బార్బీక్యూ నేషన్'

### ఆహారప్రియులను అలరించనున్న అపూర్వ రుచుల సమాహారం




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భారత్‌లోని ప్రముఖ క్యాజు వల్ డైనింగ్ రెస్టారెంట్ చైన్ బార్బీక్యూ నేషన్ గచ్చిబౌలి లోని నూతన ప్రాంగణంలోకి మారింది. ఈ ప్రాంతం లోని ఫీనిక్స్ సెంటారస్‌లో తమ రెస్టారెంట్‌ను ప్రారం భించింది. ఈ సందర్భంగా బార్బీక్యూ నేషన్ సిడిఓ మాన్సూర్ మెమన్ మాట్లాడుతూ ఈ ప్రదేశంలో ఈ కొత్త రెస్టారెంట్ ఆహార ప్రియులను అలరించనుంద న్నారు. భారతీయ వంటకాలకు అంతర్జాతీయ సంస్కృ తిని మిళితం చేస్తూ తాజా శాకాహార, మాంసాహార కబా బులు, గ్రిల్డ్ వంటకాలను ప్రత్యక్షంగా డైనింగ్ వద్దే అందించనున్నామని తెలిపారు. రుచికరమైన ఆహారం, అధునాతన ఆతిథ్యంతో విభిన్నమైన భోజన అనుభూతి కలుగుతుందన్నారు. ఈ సముదాయంలో కొత్త రూపం లో బార్బీక్యూ నేషన్ని పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. మా లక్ష్యం ఎప్పుడూ వినోదభరితమైన డైనింగ్ అనుభవాన్ని అందించడమేనన్నారు. ఈ కొత్త ప్రాంగణంలో కూడా అదే స్ఫూర్తితో అతిథులను ఆహ్వా నించి, ఉత్తమ సర్వీసు, రుచికరమైన భోజనం, ఆత్మీయ మైన వాతావరణాన్ని అందించనున్నామని తెలిపారు.

## రాష్ట్రంలో మరో 10 ఎస్‌బిఐ శాఖలు



ప్రారంభించిన బ్యాంకు చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో శుక్ర వారం నూతనంగా మరో 10 ఎస్‌బిఐ శాఖలను ప్రారం భించారు. హైదరాబాద్ సర్కిల్‌లో అలంపూర్ క్రాస్ రోడ్డు, చిన్నంబావి, రాఘవేంద్ర కాలనీ(కొండాపూర్), నెపోలిస్, కిస్తారెడ్డిపేట (పటాన్‌చెరు), ఖాజాగూడ, ఒస్మాన్ నగర్, కంగ్టి (నారాయణపేట), సుచిత్ర సర్కిల్ (కుత్బుల్లాపూర్), నందిపేటలలో ఈ శాఖలను ప్రారం భించారు. ఇందులో అయిదు శాఖలను రూరల్ ప్రాం తంలో, అయిదు శాఖలను అర్బన్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. బ్యాంక్ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి వర్చు వల్ విధానంలో శాఖలను ప్రారంభించిన ఈ కార్యక్ర మంలో చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ శాఖలతో రాష్ట్రంలో ఎస్‌బిఐ శాఖ సంఖ్య 1206కు చేరింది. కీలక ప్రాంతాలలో బ్యాంకు సేవలను విస్తరించేందుకు వ్యూహాత్మకంగా ఈ శాఖలను ప్రారంభించినట్టు అధికారులు పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పెరుగుతున్న ప్రజల బ్యాంకింగ్ అవసరాలకు అనుగుణంగా ఈ శాఖలను ప్రారంభించా మన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నూత న శాఖల ఆరంభంతో కస్టమర్ల సేవలను విస్తృతం చేసేం దుకు ఎస్‌బిఐ కట్టుబడి ఉందన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సేవలను అందించడమే తమ ప్రథమ కర్తవ్యమన్నారు. ఇందుకు సిబ్బంది సహక రించాలని కోరారు. బ్యాంకింగ్ రంగంలో ఎస్‌బిఐ పాత్రను వివరించారు. దేశ ఆర్థికాభివృద్ధిలో ఎస్‌బిఐ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రపంచ ఉత్తమ బ్యాంకు లలో నాలుగో స్థానంలో నిలిచిందని శెట్టి వెల్లడించారు. 2024లో బెస్ట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ఎంపికైందని తెలిపారు. ఇపుడు తమపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రపంచ బ్యాంకులలో ఎపుడూ తొలి 10 స్థానాలలో నిల వడమే తమ లక్ష్యమన్నారు.

### యూట్యూబర్ ఆశీష్ చంచ్‌లానీ

## అభ్యర్థనపై మీ 'రిప్లై' ఇవ్వండి

### మహారాష్ట్ర, అసోం ప్రభుత్వాలను కోరిన 'సుప్రీం'

**న్యూఢిల్లీ :** యూట్యూబర్ ఆశీష్‌చంచ్‌లానీ ఇటీవలి ఇం డియన్ గాంట్ లేటెంట్ (ఐజిఎల్) షో ఎపిసోడ్ సమ యంలో అసభ్య పదజాలం ఉపయోగించారన్న ఆరోప ణపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను ముంబయ్‌కి బదిలీ లేదా రద్దు చేయాలన్న పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు మహారాష్ట్ర, అసోం రాష్ట్ర ప్రభుత్వాలనుంచి సమాధానం కోరింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్య కాంత్, ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన డివిజన్ బెంచ్ నోటీసులను జారీచేసింది. పోడ్‌కాస్టర్ రణ్‌వీర్ అల్లాబా డియా పెండింగ్ పిటిషన్‌కు చంచ్‌లానీ అభ్యర్థనను ట్యా గ్ చేసింది. కామిక్ సయయ్ రైనా హోస్ట్‌గా ఉన్న యూ ట్యూబ్ షోలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న ఆరోప ణలపై అసోమ్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌లో చంచ్‌లానీ పేరు ఉంది. అల్లాబాడియాను ప్రధాన నిందితుడిగా నిందితుడిగా చూపించారు. విచారణ సమయంలో ధర్మాసనం చంచ్‌లానీ తరఫున హాజరైన సీనియర్ అడ్వ కేట్ అజయ్ తివారీని ఉద్దేశించి ఆయన ఇప్పటికే ఈ అంశంలో బెయిల్ మంజూరైందని తెలియజేసింది. ధర్మాసనంతో అజయ్ తివారీ, మరో న్యాయవాది కుల్ శ్రేష్ఠ ఏకీభవించారు. అయితే కేవలం ఒక సింగిల్ షో లోనే అనేక ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడాన్ని వ్యతిరే కిస్తూ తమ వాదనలు వినిపించారు. ధర్మాసనం స్పం దిస్తూ దీనిపై విచారణ ఇప్పటికే జరిగిందని, చంచ్‌లానీ అభ్యర్థనను కూడా ట్యాగ్ చేసినట్లు తెలిపింది. అల్లాబా డియా ను అరెస్ట్ చేయకుండా అత్యున్నత న్యాయస్థానం ఫిబ్రవరి 18న మధ్యంతర రక్షణ కల్పించింది. అయిన ప్పటికీ ఆయన చేసిన అసభ్యకర వ్యాఖ్యలు మురికి మన సును కలిగి ఉండి చేశారని, సమాజానికి సిగ్గుచేటని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. బీర్‌బైసెప్స్‌గా పేరొం దిన అల్లాబాడియా తల్లిదండ్రులు, సెక్స్ గురించి ఈ షోలో వ్యాఖ్యలు చేయడం కలకలం సృష్టించింది.

## రైల్వే ఉద్యోగులకు అధునాతన వైద్య సేవలు



రైల్వే వైద్య విభాగం పనితీరుపై రైల్వే బోర్డు డైరెక్టర్ జనరల్ డాక్టర్ మన్సింగ్

**ప్రజాపక్షం / హైదరాబాద్:** రైల్వే శాఖలో సర్వీసులో ఉన్న, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అధునాతన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రైల్వే శక్తివంతమైన చర్యలు తీసుకుంటోందని రైల్వే బోర్డు డైరెక్టర్ జనరల్ (రైల్వే హెల్త్ సర్వీసెస్) డాక్టర్ మన్సింగ్ అన్నారు. డాక్టర్ మన్సింగ్ దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సిఆర్) ప్రధాన కార్యాలయం రైల్ నిల యాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్‌సిఆర్ రైల్వే వైద్య విభాగం పనితీరుపై సమీక్షిం చారు. ఈ సమావేశానికి రైల్వే వివిధ డివిజన్ల ప్రధాన వైద్య విభాగాధిపతులు (పిసిఎండిలు) హాజరయ్యారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, సీనియర్ వైద్యులు, ఇతర రైల్వే అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్సింగ్ దేశవ్యాప్తంగా రైల్వే వైద్య విభాగం పనితీరును సమీక్షించారు. ముఖ్యంగా, సీటీ స్కాన్, క్యాత్ ల్యాబ్స్, ఆధునిక ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ యంత్రాలు, అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలు, ఆసుపత్రి గదుల ఆధునీక రణ, ఐసియు విభాగాల అభివృద్ధి తదితర అంశాలను పరిశీలించారు. అలాగే, కేంద్ర, డివిజనల్ ఆసుపత్రుల నిర్మాణ ప్రతిపాదనలు, సూపర్ స్పెషాలిస్టు వైద్య సేవల కోసం అదనపు నిపుణులను నియమించడం వంటి విష యాలపై అధికారులతో చర్చించారు. అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి నూతన వైద్య సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వైద్య పరి కరాలను వినియోగించుకోవడం అనివార్యమన్నారు. సమావేశంలో ఎస్‌సిఆర్ ప్రధాన వైద్య విభాగాధిపతి డాక్టర్ నిర్మల రాజారాం తదితరులు పాల్గొన్నారు.

### నిత్యావసర వస్తువులు, కోడిగుడ్లను

## ప్రభుత్వమే సరఫరా చేయాలి




**ప్రజాపక్షం / హైదరాబాద్:** మార్కెట్ ధరలకు అనుగు ణంగా కోడిగడ్లు, నిత్యావసర వస్తువులు, గ్యాస్ సిలిండ ర్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటి యుసి) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు శుక్ర వారం రాష్ట్ర విద్యాశాఖ చైర్మన్ ఆకునూరి మురళిని హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో యూని యన్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ఎ.కమలారెడ్డి, అధ్యక్షు రాలు పి.ప్రేంపావని, ఉపాధ్యక్షులు టి.చక్రపాణి, ఎం. లక్ష్మణ్‌లతో కూడిన ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రాన్ని అందజేసింది. ప్రతి విద్యార్థికి రూ.25ల చొప్పున స్లాబ్ రేటు ఇవ్వాలని, వంట కార్మికులను తొల గించకుండా జి.ఓ.విడుదల చేసి, ప్రొసీడింగ్ ఆర్డర్స్ కార్మికులకు ఇవ్వాలని వారు కోరారు. ప్రభుత్వం గతంలో వంట కార్మికులకు రూ.10వేలు చెల్లిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, వంట సందర్భంగా జరుగుతున్న ప్రమాదాలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మార్చి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని, సంవ త్సరం కాలానికి మధ్యాహ్న భోజన కార్మికులకు వేత నాలు చెల్లించాలని, రాగి జావ కాచినందుకు ప్రతి విద్యార్థికి రూ.2ల చొప్పున స్లాబ్ రేటు కార్మికులకు ఇవ్వాలని వినతి పత్రంలో వారు ప్రభుత్వాన్ని కోరారు. యూనియన్ డిమాండ్లపై చైర్మన్ సానుకూలంగా స్పం దిస్తూ యూనియన్ ప్రతిపాదనలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని చైర్మన్ హామీ ఇచ్చినట్లు అనం తరం యూనియన్ అధ్యక్షురాలు పి.ప్రేమ్‌పావని తెలి పారు.

## ఉగ్రవాదం దేశ భద్రతకు, శాంతికి పెను ముప్పు

### 'ఆప్' తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్




**ప్రజాపక్షం / హైదరాబాద్:** ఉగ్రవాదం దేశ భద్ర తకు, శాంతికి పెను ముప్పుగా ఏర్పడిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆందోళన వ్యక్తం చేసారు. హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్లు సంభవించి నేటికి 12 ఏళ్ళు పూర్తైన సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్లు జరిగిన ప్రాంతం లో బాంబు పేలుళ్లలో మృతి చెందిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ పౌరులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులు చేయడం ద్వారా ప్రాథమిక మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నార న్నారు. భారతదేశంలో శతాబ్దాలుగా మతాల మధ్య సామరస్యంతో శాంతియుతంగా కలిసి జీవించిన సమా జంపై ఉగ్రవాదులు దాడిచేయడం దుర్మార్గమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతమైన ఉగ్రవాద నిరోధక చర్యలు చేపట్టి శాంతిని కాపాడాలని కోరారు. కార్యక్ర మంలో ఆప్ నేతలు డాక్టర్ లక్ష్య నాయుడు, మౌనిక, రాకేష్ రెడ్డి, రెహామాన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 15లోగా పంట వివరాలు నమోదు

**ప్రజాపక్షం/యాచారం :** రైతులు మార్చి 15 వరకు తమ పొలంలో వేసిన పంటల వివరాలు నమాదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆర్.రవినాథ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో అయన విలేకరులతో మాట్లాడుతూ యాచారం క్లస్టర్‌లో విస్తరణ అధికారి ఎస్.సంతోష్‌కుమారుకు పంట వివరాలు అందజేయాలన్నారు. గున్‌గల్ క్లస్టర్‌లో విస్తరణ అధికారి జి.రాధమ్మకు, మేడిపల్లి క్లస్టర్‌లో విస్తరణ అధికారి యం.రమేశ్, మాల్ క్లస్టర్‌లో ఇ.వసంత అందుబాటులో ఉంటారని, క్లస్టర్ పరిధిలోని రైతులు తమ పొలంలో వేసిన పంటల వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మహానగరి

## పెంజర్లకు 24న స్పీకర్ రాక

**ప్రజాపక్షం/కొత్తూరు:** తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈనెల 24న పెంజర్లకు రానున్నట్లు మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ సమీపంలో ఉన్న ఆనంత పద్మనాభ స్వామి ఆలయానికి స్పీకర్ తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, వై.అంజయ్య యాదవ్‌లు హాజర కానున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. పెంజర్లకు ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు.

## కృష్ణప్రసాద్‌కు మంత్రి తుమ్మల పరామర్శ



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** ఎల్‌బినగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్వీ కృష్ణప్రసాద్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మంత్రి శుక్రవారం దిల్‌షుఖ్‌నగర్‌లోని కృష్ణప్రసాద్ నివాసానికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మదుసూదన్‌రెడ్డి, నాయకులు మద్దెల సునీల్‌బాబు మంత్రి వెంట ఉన్నారు.

## విద్యార్థుల ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**ప్రజాపక్షం/గండిపేట:** శంషాబాద్‌లోని డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫస్టివల్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రారంభించారు. కళాశాలలో విద్యార్థులు తయారు చేసిన వంటకాలను ప్రిన్సిపాల్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ రుచి చూశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ఫుడ్‌పేస్టులను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు పలు రకాల వంటకాలను, ఆధునిక సాంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మ మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్ రేఖ గణేష్‌గుప్తా, దూడల వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు,

## ఉచిత వైద్యశిబిరానికి స్పందన



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని అమ్మ, రూపాయి ఫౌండేషన్ చైర్మన్ నాగమల్ల అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం గడ్డిఅన్నారం డివిజన్ శారదనగర్ కాలనీలోని అమ్మ, రూపాయి ఫౌండేషన్ ఆశ్రమంలో ఎల్‌బినగర్ కామినేని ఆసుపత్రి వైద్య బృందం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిభిరంలో బిపి, షుగర్ వంటి పలు వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు అనిల్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎడ్ల చంద్రశేఖర్, డాక్టర్లు ప్రీతి గోపగాని, అంత్రా, అతిథి, ఆద్యా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను నాశనం చేసిన కెసిఆర్

### మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆరోపించారు. శుక్రవారం షాద్‌నగర్‌లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో రూపంలో తెలంగాణ రాజకీయాల్లోకి వస్తున్నారని, కెసిఆర్ ఇటీవలే వ్యాఖ్యలు చేయడం అర్థరహితమని విమర్శించారు. ప్రాంతాల పేరిట వైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్థ బుద్ధితో వ్యవహరించిన కెసిఆర్ చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శమన్నారు. ఎదుటి వ్యక్తిని విమర్శించే ముందు తన గతాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం కెసిఆర్‌కు ఉందన్నారు. చంద్రబాబు నాయుడిని విమర్శించడం మాని తెలంగాణ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు.

## ఎస్‌సి రిజర్వేషన్లు 18శాతం పెంచాలి

**ప్రజాపక్షం/యాచారం :** ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్‌ను 18 శాతానికి పెంచి రాష్ట్ర బడెట్‌లో 15శాతం కేటాయించాలని మాల మహనాడు మండల అధ్యక్షులు మండలి గోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటివల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేలో ఎస్సీలు 18 శాంతం పెరిగారని సర్వేలో తెలిందన్నారు. దానికి అనుగుణంగా రిజర్వేషన్ 18 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. చేవేళ్ళ ఎస్సీ ఎస్టి డిక్లరేషన్ అందుకు నిధర్శనమన్నారు. 2013 చట్టం ప్రకారం ఎస్సీలకు 15 శాతం బడ్జెట్ పెంచాలని అనాటి ప్రభుత్వం చట్టం చేసిందనే విషయాన్ని అయన గుర్తు చేశారు. ఆ నిధులను ఖర్చు చేయాలని అందులో పేర్కొన్నారన్నారు. ఎస్సీలకు అర్హులైన వారికి భూమి కెటాయించాలన్నారు. రైతు మాఫీ, రైతుబంధు వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిష్‌కు కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు జిహెచ్‌ఎం విద్యావతి తెలిపారు. శుక్రవారం పాఠశాల జిహెచ్‌ఎం విద్యావతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నేషనల్ మెరిట్ పథకం కింద ఉపకార వేతనాలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు వివరించారు. 8వ తరగతిలోనే వీటికి సంబంధించిన పరీక్ష రాసిన విద్యార్థులు ఎంపికయ్యారని, 9వ తరగతి నుండి ప్రతి ఏటా రూ.12వేలు ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు వస్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిఫ్‌కు ఎంపికైన విద్యార్థులు ఆదిత్య, సరయు, చందనల కుటుంబాలు కూలీ పనులు, వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఈ ఉపకార వేతనాలకు ఎంపికైనందుకు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల జిహెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు సైతం ప్రత్యేకంగా అభినంధించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యను అభ్యసిస్తే భవిష్యత్ బంగారు మయంగా ఉంటుందని గుర్తు చేశారు.

## 'ఏకగ్రీవం'గా జిహెచ్ఎంసి స్థాయీసంఘం ఎన్నిక




### ఎంఐఎం 8, కాంగ్రెస్ 7
### పోటీకి దూరంగా బిఆర్ఎస్, బిజెపి
### చివరిరోజు నామినేషన్‌లు ఉపసంహరించుకున్న బిఆర్ఎస్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహానగర పాలక సంస్థ (జిహెచ్ఎంసి) స్థాయీసంఘం ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బిఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రసన్న లక్ష్మి (అడ్డగట్టు), జూపల్లి సత్యనారాయణ(కూకట్‌పల్లి) నామినేషన్‌లను ఉపసంహరించుకోవడంతో స్థాయీసఘం ఎన్నికలు జరిగేందుకు అస్కారం లేకుండా ఏకగ్రీవం అయ్యింది. జిహెచ్ఎంసి స్థాయీసంఘంలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్‌లు దాఖలు చేశారు. ఎఐఎంఐ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బిఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్‌లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బిఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌లను ఉపసంహకరించుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15మంది స్థాయీసంఘం ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బలం లేకపోవడంతో స్థాయీ సంఘం ఎన్నికలకు బిజెపి, బిఆర్ఎస్‌లు దూరంగా ఉన్నాయి. అయితే బిఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేయగా, ఆ పార్టీ అధిష్టానం ఆదేశంతో నామినేషన్‌లు ఉపసంహకరించుకున్నారు. గత పదేళ్లుగా స్థాయీసంఘం ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్థాయీసంఘంలో చోటు దక్కించుకున్నారు. జిహెచ్ఎంసిలో మొత్తం 150 మంది కార్పొరేటర్‌లకుగాను 15 మంది స్థాయీసంఘం సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. వీరి పదవీకాలం ఏడాది పాటు ఉంటుంది. ఇలా ఐదేళ్ల పాటు సంవత్సరానికోసారి స్థాయీసంఘం సభ్యులను మిగిలిన కార్పొరేటర్లు ఎన్నుకోవాల్సి ఉంటుంది. జిహెచ్ఎంసిలో పాలనాపరమైన, పనులు, ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా ఈ 15 మందితో కూడిన స్థాయీసంఘంలో చర్చించిన అనంతరమే నిర్ణయం తీసుకుంటారు. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జిహెచ్ఎంసి స్థాయీసంఘం ఎన్నికలు జరగలేదు. ప్రతిసారి బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూ వస్తున్నాయి. ఈసారి ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం కుదరడంతో బిఆర్ఎస్ ఏకాకి అయింది. దీంతో ఎన్నికల్లో పోటీ చేసిన ప్రయోజనం ఉండకపోవడంతో ఓడిపోయే దానికి పోటీ చేయకుండా ఉంటేనే మేలని బిఆర్ఎస్ ఎన్నికకు దూరంగా ఉండిపోయింది. నామినేషన్లు దాఖలు చేసిన బిఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు పోటీ నుంచి తప్పుకోవడంతో ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.




## 23న గ్యాస్, డెలివరీ వర్కర్స్ సంఘం మహాసభలు

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఐదవ మహాసభలను ఈనెల 23న నిర్వహించనున్నట్టు తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నకిరేకంటి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 40,500 మంది కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ ఇంచార్జి కెవి గౌడ్; గోర శ్యాం సుందర్‌గౌడ్, ఎడి యూనస్, బుర్ర చంద్రయ్య గౌడ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఈటల వ్యాఖ్యలపై 'ఆళ్ల' ఖండన

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** దేశవ్యాప్తంగా కులగణన సాధ్యం కాదని ఎంపి ఈటల రాజేందర్ ఇటీవల వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఒబిసి ఇంటెలెక్చువల్ ఫోరం జాతీయ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా బిసి జాబితాలను రూపొందించి, జనాభా ప్రాతిపదికన కులగణన చేయొచ్చన్నారు. ఇప్పటివరకు కులగణనపై వెలమ, బ్రాహ్మణ, రెడ్డిలు కూడా చేయని వ్యాఖ్యలు బిసి బిడ్డగా ఈటల రాజేందర్ చేయడం బిసి సమాజానికి ద్రోహం చేయడమేనని పేర్కొన్నారు. బిసిలు ఐక్యంగా ఉండి విద్య, ఉద్యోగ, రాజకీయ హక్కులను సాధించుకోవాలని రామకృష్ణ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## ఒబిసిల డిమాండ్లపై 'చలో ఢిల్లీ'

### మార్చి 12, 13న మేధావుల సదస్సు
### పోస్టర్ ఆవిష్కరణలో ఎంపి ఆర్.కృష్ణయ్య




**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** దేశవ్యాప్తంగా ఒబిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ మార్చి 12, 13న ఢిల్లీలోని ఎపి భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో మేధావుల సదస్సు నిర్వహించనున్నట్టు జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథులుగా పలువురు కేంద్ర మంత్రులు, ఎంపిలు, మేధావులు, తెలుగు రాష్ట్రాల నుంచి వందకుపైగా కుల, విద్యార్థి, ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొంటారని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో జాతీయ బిసి సంక్షేమ సంఘం, ఎపి బిసి సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 'చలో ఢిల్లీ' పోస్టర్‌ను కృష్ణయ్యతోపాటు ఎపి బిసి సంఘం అధ్యక్షులు డా.ఎన్.మారేశ్, జాతీయ బిసి సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు జబ్బల శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరడి భూపేష్ సాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి, బిసిలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, జనగణనలో కులగణన చేపట్టాలని, కేంద్రంలో బిసిలకు మంత్రిత్వశాఖ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. బిసి వ్యక్తిని ప్రధాని చేసిన చరిత్ర బిజెపియేనని, ఆ పార్టీతో బిసిలు అభివృద్ధి చెందటం ఖాయమన్నారు. దేశవ్యాప్తంగా బిసి వాదం బలంగా మారిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బిసిలను సిఎం అభ్యర్థిగా ప్రకటించేందుకు ముందుకొస్తున్నాయని చెప్పారు. ఇలాంటి సమయంలో బిసిలంతా ఐక్యమై ఉండి, తమ హక్కుల సాధనకు గట్టిగా ఉద్యమించాలని సూచించారు. అనంతరం ఎపి బిసి సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. కార్యక్రమంలో బిసి సంఘం నేతలు రాజేందర్, పీతాను ప్రసాద్, నడిపిన శ్రీనివాస్‌రావు, నీలం వెంకటేశ్, రాజశేఖర్, అనంతయ్య, చల్లా వరుణ్, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు

### మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసురత్నం డిమాండ్



**ప్రజాపక్షం/గండిపేట్ :** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇప్పించాలని మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యేసురత్నం డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ ఏ.ఆర్.దేవరాజ్ భవన్ కార్యాలయంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మున్సిపల్ కార్మికుల సమావేశం జరిగింది. మున్సిపల్ సంఘం జిల్లా నాయకులు మద్దిలేటి అధ్యక్షత న జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా యేసురత్నం హాజరై మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచక ఆరు సంవత్సరాలు అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి అమలు చేయకపోతే ఇంటీరియర్ రిలీఫ్ 4000 రూపాయలు ఇవ్వాలని మున్సిపల్ రాష్ట్ర మున్సిపల్ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘ ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులపై పనిభారాన్ని తగ్గించాలన్నారు. బస్తీలు రోజురోజుకు పెరుగుతున్నాయని, కాలనీలకు అనుగుణంగా కార్మికులను పెంచాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి పారిశుద్ధ్య కార్మికునికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఇంట్లో వారికి ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మున్సిపల్ సంఘం నాయకులు రంగారెడ్డి జిల్లా మాజి అధ్యక్షులు పుస్తకాల నర్సింగ్ రావు,ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి ఎం.ఏ రియాజ్, రాజేంద్ర నగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్, సాయిలు, రాజు, శ్రీకాంత్, పుల్లగళ్ళ మల్లేష్, ఏ.పాండుగౌడ్, కుమార్, రంజిత్, అండా లు, లక్ష్మి, శాంతమ్మ, సబిత, రుబెల్, బుచ్చయ్య, నరసింహులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ సహకారాలు

### శ్రీషిర్డీ సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగుల జంటకు వివాహం

**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** దిల్‌షుఖ్‌నగర్ శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయంలో ఓ దివ్యాంగుల జంటకు శుక్రవారం ఉచిత వివాహం జరిపించినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు బివి శ్యామ్‌కుమార్, ఆడ్వైజరీ కమిటీ చైర్మన్ వనం యాదయ్య తెలిపారు. సాయిబాబా దేవాలయ భవనంలో దివ్యాంగులైన శ్రీనివాస్‌రెడ్డి, శ్రావ్యల వివాహం వేద పండితుల మంత్రోచ్చారణలతో సంప్రదాయ బద్దంగా చేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. బాబా అశిస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అకాంక్షించారు. దివ్యాంగులకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరమైనా అందజేసేందుకు, వివాహాలు ఉచితంగా నిర్వహించుటకు ట్రస్ట్ తరుపున ఎప్పుడూ ముందుంటామన్నారు.



## దేవాలయ అభివృద్ధికి సహకారం

### కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్

**ప్రజాపక్షం/షాబాద్ :** దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని సాయిరెడ్డి గూడ, లింగారెడ్డి గూడలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి రూ. 50వేలు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ హైదరాబాద్ నుండి దేవాలయానికి వచ్చే రహదారిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేస్తామన్నారు. రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. షాబాద్ మండలంలోని జీర్ణ దేవాలయాల అభివృద్ధికి తన సహకారం అందిస్తానన్నారు. దేవాలయాల అభివృద్ధికి దాతలు సహకారం అందజేయాలన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింలు, డిసిసి ప్రధాన కార్యదర్శి పామెన భార్గవ్ రామ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపల్లి పెంటారెడ్డి, నర్సింలుగౌడ్, మల్లేష్, శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ముత్యాల్ రెడ్డి, బల్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు







### ఆర్‌బిఎస్‌కె పథకం కింద
### 88 వేల మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు
### 7,409 మంది పిల్లలకు దృష్టిలోపం గుర్తింపు
### జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలతోపాటు రెసిడెన్షియల్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి హాస్టల్స్‌లో ఉండి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌బిఎస్‌కె) పథకం కింద వైద్యశిబిరాలలో 88వేల మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, 7409 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గత 17వ తేదీన నుంచి ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో ఉండే విద్య అభ్యసిస్తున్న ఆరు నుండి 12వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు కంటి సమస్యను గుర్తించేందుకు వివిధ రకాల పరీక్షలు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. మొదటి, రెండవ విడత మొత్తం 88,344 మంది విద్యార్థులకు పరీక్షలు చేసి వారిలో ఇప్పటివరకు 7409 మందిని గుర్తించినట్లు వివరించారు. వారందరికీ కొండాపూర్, షాద్‌నగర్, వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలలో తుది పరీక్షలు నిర్వహించి అవసరమైతే ఆపరేషన్‌లతోపాటు కంటి అద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు. మార్చిలో జరిగే పరీక్షల నాటికి అవసరమైన విద్యార్థులందరికీ కంటి అద్దాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిఎంహెచ్ఓ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పది రోజులపాటు యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఆయా జిల్లా ఆసుపత్రుల సూపర్డెంట్లు, జిల్లా ఇమ్యునైజేషన్ వైద్య అధికారి పర్యవేక్షణలో 14 ఆర్‌బిఎస్‌కె వైద్య బృందాలు, 102 వాహనాల సిబ్బంది పాల్గొంటున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

## రంజాన్ మాసంలో అర్ధరాత్రి దాటే వరకూ వ్యాపారాలు

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** రంజాన్ మాసం సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో వ్యాపార సమయాలను అర్ధరాత్రి దాటే వరకు నడిపించేందుకు అనుమతులు లభించాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా పోలీసు అధికారులతో మాట్లాడి అనుమతులు లభించేందుకు విశేషంగా కృషి చేసిన ఎమ్మెల్యేను మైనారిటీ ప్రతినిధులు ఎండి ఉస్మాన్, సయీద్ మోసిన్, జైయుద్దీన్, ఎండి ఇసాక్, ఎండి జావేద్ తదితరులు శుక్రవారం సన్మానించారు.

# మహానగరి

## జోరుగా అక్రమ ఇసుక తరలింపు

**ప్రజాపక్షం/దోమ:** దోమ మండల పరిధిలోని దిర్సన్‌పల్లి గ్రామంలో ఇసుక మాఫీయా గ్రామంలో పరిసరాల ప్రాంతంలో ఉన్న వాగులలో రాత్రికి రాత్రి ఇసుకను మాయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు గౌడ్ ఆరోఫించారు. ఆయన మాట్లాడుతూ ఇసుక మాఫియా రాత్రి సమయంలో ఇష్టానుసారంగా వాగుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తీసుకువెళ్తున్నారని సంబంధిత అధికారులు నిమ్మ నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక లేకుండా దళారులు ఇసుకనుమాయం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇసుకను పట్టించుకోగలరని కోరుతున్నారు.

## మదర్ ఫీడింగ్ రూమ్‌ను ప్రారంభించిన సిపి అవినాష్




**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన మదర్ ఫీడింగ్ రూమ్‌ని అవినాష్ మహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి అవినాష్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో మదర్ ఫీడ్ రూమ్ ఏర్పాటు చేయడం వలన ఓ తల్లి తన పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పాలిచ్చే వి ధంగా ఉంటుందని తెలిపారు. ఫీడ్ రూమ్‌లో తగిన సదుపాయాలను సమకూర్చామని తెలిపారు. ఈ ఫీడ రూమ్ వలన తల్లిని తల్లి తనాన్ని గౌరవించడంతో పాటు తల్లికి ప్రత్యేక స్థానం కల్పించినట్లని అన్నారు. ప్లేయర్ జోన్ అంటే భార్యా భర్తల గొడవలు జరిగినప్పుడు అలాగే ఇతరత్రా వివాదాలు జరగడం తదితర అంశాల్లో పేరెంట్స్‌కు కౌన్సిలింగ్ ఇస్తున్న సమయంలో చిన్నపిల్లలు లేత మనస్సులు నొచ్చుకునే అవకాశం ఉంటుందని, దానిని దృష్టిలో పెట్టుకుని ప్లే జోన్‌ని ఏర్పాటు చేశామని చెప్పారు. బాలానగర్ జోన్ డిసిపి సురేశ్ కుమార్, ఎసిపి హనుమంతరావు, జీడిమెట్ల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆస్తిపన్ను కట్టాలి : కమిషనర్



**ప్రజాపక్షం/దుండిగల్:** దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్ ఆస్తి పన్ను వసూలులో భాగంగా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో టాక్స్ కలెక్షన్ పనితీరును పరిశీలించారు. మొండి బకాయిలు ఉన్న వారిని విచారించి ఆస్తిపన్ను కట్టవలసినదిగా సూచించరు, అదేవిధంగా అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్, లేకుండా చూడాలని, షాపులు, హోటల్స్ రెస్టారెంట్లు, బిజినెస్ చేసేవారు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు జవాన్లు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి




**ప్రజాపక్షం/కాప్రా :** దేశానికి అవసరమైన రీతిలో పోటీ పరీక్షలకు సన్నిద్ధమవుతున్న అభ్యర్థులు పఠనం చేయాలని భారత దేశ మాజీ రాయబారి సురేష్‌బాబు సూచించారు. నేటి యువత సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకొంటూ అధ్యయనం చేయటం ద్వారా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఇసిఐఎల్‌లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన కె.ఎల్.రెడ్డి మహేంద్ర సోషల్ స్టడీ సర్కిల్‌ను ఆయన సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తాను వృత్తి పరంగా అనేక దేశాల్లో పర్యటించి దౌత్యపరమైన పరిస్థితులను పరిశీలించానన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించమే ప్రధానం కాదని, వాటి ద్వారా సమాజ శ్రేయస్సుకు ఎంత వరకు ఉపయోగపడుతాయన్న విషయాన్ని పరిశీలించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్. బోస్, కెఎల్ మహేంద్ర సోషల్ స్టడీ సర్కిల్ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, సభ్యులు శంకర్‌రావు, నారా నర్సింహా, పోటీ పరీక్షల అభ్యర్థులు సాయి, రాజు, విజయ్, అక్షయ్, సుదర్శన్, ఇర్ఫాన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తికి గాయలు

**ప్రజాపక్షం/పరిగి:** పరిగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని లారీ టిప్పరు ఢీకొని వ్యక్తి గాయలైన సంఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పరిగి ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఎబిఎస్ ప్లాజా ఫంక్షన్ హాల్ వద్ద బీజపూర్ నేషనల్ హైవేపై టిప్పర్ లారీ ఢీ కొనడంతో టిప్పర్‌లో ఉన్న వ్యక్తికి గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తు టిఫర్‌ను ఢీకొట్టిన లారీ యజమానిపై ఫిర్యాదుదారుడు ఫార్వదిన్ ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ఐ తెలిపారు.

## మేకలు, గొర్రెల సంతను స్థానిక ప్రజలు వినియోగించుకోవాలి

### మర్పల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/బంట్వారం :** మండల మండల కేంద్రంలో మర్పల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి శుక్రవారం మేకలు, గొర్రెలు సంత ప్రారంభించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంట్వారంలో ప్రతి శుక్రవారం 6గంటలకు సంత ప్రారంభమవుతుందని, స్థానిక ప్రజలు, చుట్టు పక్కల ఉన్న మండల ప్రజలు, సమీపంలో ఉన్న కర్ణటక ప్రజలకు అతి చేరువలో ఉన్న బంట్వారం మండలం ఏర్పాటు చేసిన మేకలు, గొర్రెల సంతను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. మేకల సంతలో భాగంగా మొదటి 3 నుంచి 5 లక్షల మేకలు గొర్లు అమ్ముపోవడం జరిగిందని, సంత జరిగే ప్రతి శుక్రవారం కోనుగోలుదారులు మేకలు విక్రయించే రైతుల నుంచి మార్కెట్ ధరలకు అనుగుణంగా కోనుగోలు చేయలన్నారు. ఇక మీదట బంట్వారం మండల మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లె మండలం అభివృద్ధి వేనకపడి పోయిందని పేర్కొన్నారు. విలయనంత తోందరగా గోదాం,నీటి తోటిలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎఎంసి ఉపధ్యక్షులు మల్లేశం యాదవ్, డైరక్టర్ యాదగిరి, శాకం నర్సిములు, ఇసాక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేంకటేశం, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు హరీశ్వర్ రెడ్డి, వెంకటేశం, మొగులయ్య, సాయిలు, నరసింహరెడ్డి, నర్సిములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

### పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో 6 జిల్లాల్లో మేడ్చల్



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** ప్రాథమిక స్థాయి విద్యార్థులకు భాషా గణిత సామర్థ్యాల సాధన (ఫండమెంటల్ లిటరసీ, న్యూమరాసి) కార్యక్రమాన్ని ఇంటిలిజెన్స్ టూల్ ద్వారా శిక్షణ ఇవ్వటాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన 6జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి యోగితా రాణా శుక్రవారం నిర్వహించిన వీడియో సమావేశంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఇతర జిల్లా అధికారులతో కల్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగితా రాణా కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో భాష, గణిత సామర్థ్యాలలో వెనుక బడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఈ ప్రత్యేకమైన టూల్ ద్వారా ప్రతిభను పెంపొందించే దిశగా అన్ని పాఠశాలల్లోనూ కంప్యూటర్లు, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మేడ్చల్ జిల్లాలో ఇప్పటికే కంప్యూటర్లు అందుబాటులో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఇతర పాఠశాలల్లోనూ త్వరలో కంప్యూటర్లు, మౌలిక వసతులు కల్పించి పథకాన్ని విజయవంతం చేస్తామని కలెక్టర్ గౌతం తెలిపారు.

## సిఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ తాండూరు :** వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజకవర్గ పరిధి దుద్యాల్ మండలంలోని పోలేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలకు విచ్చిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మోహర్‌రెడ్డిలు స్వాగతం పలికారు శుక్రవారం పోలేపల్లి ఎల్లమ్మ జాతర మహోత్సవాలకు హాజరైన సిఎం రేవంత్‌రెడ్డి హెలిక్యాప్టర్‌లో అక్కడి చేరుకున్నారు. హెలిప్యాడ్‌లోనే ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలసి ఘన స్వాగతం పలికారు. పూల బోకేను అందించిన స్వాగతించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహా, సిఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిలతో పాటు సహచార ఎమ్మెల్యేలు రాంమోహన్‌రెడ్డి, యాదయ్యలతో కలసి ఎమ్మెల్యే మనహర్‌రెడ్డి శ్రీరేణుక ఎల్లమ్మ తల్లిని దర్శిచుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు



**ప్రజాపక్షం/బోడుప్పల్ :** ఉప్పల్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులను రాబట్టినట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జిహెచ్‌ఎంసిలోనే ఉప్పల్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్‌లోని శేషసాయి నగర్, మల్లిఖార్జున నగర్ కాలనీల గుండా నల్ల చెరువుకు వెళ్లె నాలాకు రిటర్నింగ్ వాల్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయాని, దీంతో ఇక్కడి కాలనీలకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.1.95 కోట్ల నిధులను మంజూరు చేయించి శుక్రవారం రెండు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. డివిజన్‌లోని శేషసాయి నగర్, మల్లికార్జున్ నగర్ కాలనీలలో సిసి రోడ్లలకు రూ.1.55 కోట్ల నిధులు మంజూరు చేయించి ఈ పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి మల్లికార్జున్ నగర్, శేషసాయి నగర్ కాలనీవాసులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, సత్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బీమా నాయక్, అంబటీ ప్రభాకర్, సురేష్, ఆనంద్ ప్రభు సల్ల ప్రభాకర్ రెడ్డి, గాలయ్య పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో అక్రమ అడ్మిషన్లపై ఎఐవైఎఫ్ ధర్నా

### పాఠశాల గదిని సీజ్ చేసిన ఎంఇఒ




**ప్రజాపక్షం/కాప్రా :** నిబంధనలకు విరుద్ధంగా రానున్న వి ద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు అడ్మిషన్లు నిర్వహిస్తున్న సాయినాథ పురంలోని శ్రీచైతన్య పాఠశాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఎఐవైఎఫ్ డిమాండ్ చేసింది. ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల ఎదుట ధర్నా చేశారు. ధ నార్జనే లక్ష్యంగా విద్యాశాఖ నిబంధనలను కాలరాచి భారీ మొత్తంలో డొనేషన్లు, ఫీజుల పేరిట పెద్ద మొత్తాల్లో వసూళ్లు చే సేందుకు అడ్మిషన్లు తీసుకొంటున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ ఇలాంటి విద్యా సంస్థలపై కఠినంగా వ్యవహరించాల్సిన విద్యాశాఖాధికారులు పరోక్షంగా మద్దతిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. 2025–26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల నోటిఫికేషన్ రాకుండానే ముందస్తుగా విద్యార్థులను చేర్చుకోవటంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఓ వైపు ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తామని చెబుతున్న తరుణంలో ప్రైవేట్ విద్యా సంస్థలపై మేడ్చల్ జిల్లా విద్యాశాఖ ఉదాసీనంగా వ్యవహరించటం వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానంద్, మల్కాజిగిరి ప్రతినిధి హరి, ఎఐవైఎఫ్ ప్రతినిధులు సం జయ్, భరత్, శీనులు పాల్గొన్నారు.

**పాఠశాలను సీజ్ చేసిన ఎంఇఒ సురేష్:** సాయినాథపురంలోని శ్రీచైతన్య పాఠశాలకు విద్యా శాఖ నుండి ఎలాంటి అ నుమతులు లేవని మల్కాజిగిరి మండల విద్యా శాఖాధికారి సురేష్ స్పష్టం చేశారు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా జరుగుతున్న విషయం తెలియగానే అక్కడికి వచ్చిన ఆయన వెంటనే పాఠశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి అడ్మిషన్లు, కార్యకలాపాలు కొనసాగుతున్న పాఠశాల గదిని సీజ్ చేశారు. ఆ యన మాట్లాడుతూ అనుమతులు లేని ఈ పాఠశాలలో విద్యార్థులను చేర్చవద్దని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. శ్రీ చైతన్య పాఠశాల వ్యవహారంపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని ఆయన తెలిపారు.

## అక్రమ నీటి వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న అధికారిపై చర్యలు

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**ప్రజాపక్షం/అల్వాల్:** రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని మల్కాజ్గిరి నియోజకవర్గం ప్రజలకు మంచినీటి సరఫరాలో జాప్యం లేకుండా తగిన సమయంలో ప్రజలకు ఎక్కువ నీటిని విడుదల చేయాలని మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలు బస్తీలలో నెలకొన్న నీటి సమస్యలను తీసే విధంగా కృషి చేయాలన్నారు. అదే విధంగా మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సముదాయంలో దాదాపు 20 ఏళ్ల నుండి మంచినీటి కలెక్షన్లు ఇవ్వడంలో మీనమేషాలు లెక్కిస్తూ అక్రమ నీటి వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న జిహెచ్ఎంసి డబ్ల్యూఎస్ఎస్‌బి మేనేజర్ మల్లికార్జు ను గట్టిగా మందలించారు. ప్రజల కోసం కాకుండా రాజకీయ నాయకుల కోసం పని చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జలమండలి జిఎం సునీల్ సమక్షంలోని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలో వాటర్ పైప్ లైన్ లీకేజీ ద్వారా మంచినీరు వృథా అవుతున్న ఎన్నోసార్లు అధికారులు దృష్టికి తీసుకువచ్చిన స్థానిక ప్రజలు దానిని పట్టించుకున్న ప్రయోజనం లేదని కనీసం వేసవి కాలంలోనైనా ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించి లీకేజీలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు జిఎం సునీల్, ఎజిఎం సాంబయ్య, ఆశ్రిత రాజు, మేనేజర్ నవీన్ మల్లికార్జున్, తేజస్విని, మాజీ కార్పొరేటర్ లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగరావు, సీనియర్ నాయకులు ఢిల్లీ పరమేష్, రాము యాదవ్, ఉస్మాన్, లక్ష్మణ్ యాదవ్, యాదగిరి గౌడ్, ప్రశాంత్ రెడ్డి, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా అప్రమత్తం

### జల మండలి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**ప్రజాపక్షం /మల్కాజిగిరి :** వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా జలమండలి అధికారులు అప్రమత్తమై ముందస్తు ప్రణాళిక ప్రకారం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి సూచించారు. శుక్రవారం గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగరావు తదితరులతో కల్సి జల మండలి జనరల్ మేనేజర సునీల్, జిఎం ఆశ్రిత, మేనేజర్ నవీన్‌లతో కల్సి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లో జల మండలి అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నీటి సరఫరా సక్రమంగా అందించటంతో పాటు బోర్ పంపుల ఏవైనా పని చేయకుండా ఉంటే వాటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొని రావాలని సూచించారు.

## ఉత్పత్తి రంగ అభివృద్ధితోనే భారత దేశ సమగ్రాభివృద్ధి : సివిఎస్ కిరణ్



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** ఉత్పత్తి రంగ సమగ్రాభివృద్ధితోనే భారత దేశం అన్ని విధాల్లో పరిపూర్ణత సాధిస్తుందని స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థలో మెటీరియల్స్ అండ్ స్ట్రాటెజిక్ ఇనిషియేటీవ్స్ విభాగ ఉపాధ్యక్షులు డాక్టర్ సివిఎస్ కిరన్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవ్గం పరిధిలోని బాచుపల్లిలోని విఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కన్వర్జెన్స్ 2కె25 వార్షిక సాంకేతికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సివిఎస్ కిరణ్ విచ్చేసి మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో భారతదేశంలో పురోగతి ఉన్నా కానీ ఇతర దేశాలపై కొన్ని విడిభాగాలకైనా ఆధారపడక తప్పని పరిస్థితిన ఉంటే ఆత్మనిర్భరత సాధించలేమని అన్నారు. ఉత్పత్తిరంగ సమగ్రాభివృద్ధికి తయారీకి సంబంధించిన పద్ధతులు, ముడిసరుకులు, విడిభాగాలు అన్నీ కూడా భారతదేశంలోనే తయారు చేసుకుంటేనే పరిపూర్ణత సాధ్యమని పేర్కొన్నారు. దేశ సాంకేతిక స్వయం సమృద్ధికి ఇది ఎంతో అవశ్యమని అభిప్రాయపడ్డారు. నవతరం ఉత్పత్తి రంగంలోకి అడుగిడే ఈ సమయంలో డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, అడిటివ్ మాన్యుఫాక్చరింగ్, సర్క్యులర్ మాన్యుఫాక్చరింగ్‌లతో సహా స్పేస్ మాన్యుఫాక్చరింగ్ మీద కూడా మెకానికల్ ఇంజనీరింగ్, ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ వంటి రంగాలకు తగిన పెద్దపీట వేసే విఎన్ఆర్ విజెఐఇటి లాంటి విద్యాసంస్థలు, విద్యార్థులు దృష్టి సారించవలసిన అవసరముందని అన్నారు. విజ్ఞాన్ జ్యోతి ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్, విజ్ఞాన్ జ్యోతి సంస్థ పూర్వాధ్యక్షులు డాక్టర్ డిఎన్ రావు,, కళాశాల ప్రధానాధ్యక్షులు డాక్టర్ సిడి నాయుదు, సంచాలకులు డాక్టర్ బి.చెన్నకేశవరావు, విజ్ఞాన్ జ్యోతి సభ్యులు కె.హరిశ్చంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## సిడెపై దర్శనమిచ్చిన ఎల్లమ్మ



**ప్రజాపక్షం / కొడంగల్:** పేదల ఆరాధ్య దేవతగా పూజలు అందుకునే పోలేపల్లి ఎల్లమ్మ జాతర బ్రహ్మోత్సవాలు రెండవ రోజు అంగరంగ వైభవంగా సాగాయి. రోజాంత భక్తులు అమ్మవారిని దర్శించికుని పూజలు చేశారు. మధ్యాహ్నం సిఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ప్రముఖ నేతలు సైతం అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు జల్దీ కార్యాక్రమం నిర్వహించారు. సిరిమానోత్సవం కార్యక్రమంలో సిడెపై అమ్మవారు దర్శనమిచ్చారు. మూడు సార్లు అమ్మవారు సిడె ప్రదర్శనలు చేశారు. గవ్వల బండాలు చల్లుతు భక్తులు పసుపు దూపాలతో జాతర ప్రాంగణం మారుమ్రోగింది. భక్తులు బోనాలతో నైవేద్యలు సమర్పించారు. భక్తజనసంద్రోహంతో కిక్కిరిసిన జాతరలో రెండు లక్షలకు పైగ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా అధికారులు సకల సౌకర్యాలు కల్పించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు 6 వైద్య శిభిరాలను ఏర్పాటు చేశారు. జాతరలో భక్తులకు మంచినీటి సౌకర్యం, మరుగుదోడ్లు వంటి సౌకర్యాలను కల్పించారు. రంగుల రట్నాలు, విందు వినోదాలతో భక్తులు సందడి చేశారు. సిడె కార్యక్రమం అనంతరం అమ్మవారిని ఆలయ చైర్మెన్ జయరాములు కమిటి సభ్యులు, ఆలయ దేవాస్థాన సభ్యులు ఆలయంలోకి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోంత నియోజకవర్గం కావడంతో సిఎం ప్రత్యేక నిధులను కేటాయించి అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలను నిర్వహించారు. వచ్చే ఏడాది నాటికి ఆలయ రూపు రేఖలు మార్చడమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత కీలకంగా జాతర ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రతిపాదనలు పంపాలని దేవదాయ శాఖ అధికారులకు సిఎం సూచించినట్లు సమాచారం. ఎల్లమ్మ తల్లీని దర్శించుకునేందుకు మహారాష్ట్ర నుంచి భక్తులు ప్రత్యేకంగా వచ్చి వారి సారద్యంలోనే ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. మహారాష్ట్ర, కార్ణటక, ఎపి, తెలంగాణలోని నలుమూలల నుంచి భ క్తులుపెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.

## యాడిబాపుగడ్ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దుతాం

### మాజీ చైర్మన్ విఠల్ నాయక్

**ప్రజాపక్షం/తాండూరు:** శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 315వ అవతార్ దినోత్సవ వేడుకులను వైభవంగా నిర్వహించారు. గురువారం పెద్దేముల్ మండల పరిధి కందనెల్లి తాండ సమీపంలోని యాడి బాపుగడ్‌లో దేవస్థాన్ వ్యవస్థాపకులు రామవత్ సురేందర్‌నాయక్ మహారాజ్, శాంతదేవిల ఆధ్వర్యాన నిర్వహించిన అవతార్ వేడుకలకు బంజార సోదరు పాల్గొన్నారు. ముందు యాడిబాపుగడ్‌లో రామవత్ సురేదంర్ నాయక్ మహారాజ్, శాంతదేవిల ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడ్‌లో జ్యోతి వేలగించిన సంత్ సేవాలాల్ మహారాజ్‌కు జై కోడుతూ అగ్నిగుండానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యాడిబాపుగడ్ దేవస్థాన వ్యవస్థాపకులు రామవత్ సురేందర్ నాయక్ మహారాజ్ మాట్లాడుతూ అందరి సహకారంతో యాడి బాపుగడ్‌ను ఆధ్యాత్మీక కేంద్రంగా తీర్చిదిద్దాలనేసంక్పంతోముందుకు సాగుతున్నామనారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**ప్రజాపక్షం/దోమ:** దోమ మండల పరిధిలోని శివరెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే రామోహన్‌రెడ్డి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాళ్లకు ఇల్లు నిర్మించలన లక్ష్యంతో ఐదు లక్షల రూపాయలతో ఇండ్ల నిర్మణానికి కృషి చేస్తున్నామని అన్నారు. మొదటి విడుతగా ప్రతి మండల కేంద్రంలో ఒక గ్రామనికి పూర్తి స్థాయి లబ్దిదారులకు ఇల్లు కట్టిస్తామని అన్నారు. శివరెడ్డి పల్లి లో నిరుపేద కుటుంబాలకు ఇట్టు కట్టుకోవలనే కలనేరవేరుస్తామని అన్నారు. ఉచిత ఇసుక ,సీకు ,సిమెంటు తక్కువ ధరలకు ఇచ్చేవిధంగా కృషి చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం 35 వేల ఇండ్లు కట్టాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ చైర్మన్ యాదవరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి , రాఘవేందర్‌గౌడ్ , శ్రీకాంత్ రెడ్డి, రాములునాయక్ , శివకుమార్‌రెడ్డి ,రమేష్‌గౌడ్ , తదితరులు పాల్గోన్నారు.

## కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** మహా శివరాత్రి సందర్భంగా మేడ్చల్ జిల్లాలోని కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు సిఎం నివాసంలో ఆయనను కల్సిన టిపిసిసి ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆహ్వానించారు.

